www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -190 మంగళవారం 27 అక్టోబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపుపై ఫడ్నవీస్ సానుకూలం

## -అధ్యయనానికి అధికారుల కమిటీ ప్రతిపాదన

152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన

రెండు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం

-ముంపు భూములకు పరిహారం చెల్లిస్తామని హామీ



**ముంబై అక్టోబర్ :2(ప్రజావినికిడి):**
తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల సాగునీటి కల నెరవేరే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. ఎత్తు పెంపుతో మహారాష్ట్రకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదని స్పష్టం చేస్తూనే.. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అయితే, బ్యారేజీ ఎత్తు పెంపుపై తుది నిర్ణయం మిగతాది 2లో...

# అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలి

ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

విజయవాడలో ఎన్టీఆర్ వర్సిటీ 40వ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

విద్యా, వైద్య రంగాలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ఉపరాష్ట్రపతి



**అమరావతి, అక్టోబర్ :26((ప్రజావినికిడి):**
భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగుమిగతాది 2లో...

# జ్ఞానేశ్‌ను తొలగించమని మోదీకి చెప్పండి!

## : ఢిల్లీ వ్యాపారులతో రాహుల్ గాంధీ

నవంబర్ 1న తలపెట్టిన నిరసనపై షరతు పెట్టిన రాహుల్

ఆందోళన వాయిదా వేయాలన్న వ్యాపారుల అభ్యర్థనకు తిరస్కరణ

పండుగ వేళ ఆందోళనతో రూ.10,000 కోట్ల నష్టం వస్తుందని వ్యాపారులు

ఎలక్టోరల్ రోల్స్ సవరణపై సీఈసీ రాజీనామాకు విపక్షాల డిమాండ్



2లో.

# గంజాయి మత్తులో ఆరేళ్ల బాలికపై హత్యాచారం



కామాంధుడిని స్తంభానికి కట్టేసి చితక్కొట్టిన స్థానికులు

పెట్రోలు పోసినిప్పంటించే ప్రయత్నం

నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్

పోలీసులు, ఎమ్మెల్యే చొరవతో ఆందోళన విరమణ

ప్రకాశంలో అమానవీయ ఘటన

**నాగులుప్పలపాడు, అక్టోబర్ :26((ప్రజావినికిడి):**
రోజూ తనతో ఆడుకునే ఆరేళ్ల చిన్నారిని గంజాయి మత్తులో ఉన్న ఓ కామాంధుడు చిదిమేశాడు. అభంశుభం తెలియని ఆ బాలిక అమ్మమ్మ చెంతన నిద్రపోతుండగా.. అర్ధరాత్రివేళ్ల చేతులతో ఎత్తుకెళ్లి మరీ హత్యాచారం చేశాడు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం చదలవాడలో ఆదివారం అర్ధరాత్రి ఈ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మిగతాది 2లో...

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

## అర్ణబ్ తుపాను: గంట గంటకూ పరిస్థితి సమీక్షిస్తోన్న చంద్రబాబు

బంగాళాఖాతంలో 'అర్ణబ్' తుపాను

యానాం వద్ద ఈ నెల 28న తీరం దాటనున్న తుపాను

కోస్తాంధ్రలోని 11 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**అమరావతి, అక్టోబర్ :26(ప్రజావినికిడి):**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గంట గంటకూ పరిస్థితిని సమీక్షిస్తూ, రాష్ట్ర యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు,మిగతాది 2లో...



# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్

రూ.27,370 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

రాష్ట్ర విద్యుత్ రంగానికి భారీ ఊతం -మూడో దశ పథకానికి ఎంపికైన ఏపీ

పునరుత్పాదక ఇంధన విద్యుత్తు..-జాతీయ గ్రిడ్‌కు అనుసంధానమే లక్ష్యం

**అమరావతి, న్యూఢిల్లీ, అక్టోబరు 26**
రాష్ట్ర విద్యుత్ రంగానికి భారీ ఊతమిచ్చే కీలక నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ)-3 పథకం కింద విద్యుత్ సరఫరా నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు అనుమతులు మంజూరు చేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక ఇంధన విద్యుత్‌ను(గ్రీన్ ఎనర్జీ) ఎక్కడికక్కడ సేకరించి, సంప్రదాయ గ్రిడ్‌పై ఒత్తిడి పడకుండా జాతీయ గ్రిడ్‌కు తరలించడంమిగతాది 2లో...



# గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తా!

- తుమ్మిడిహెట్టిఎల్లంపల్లి ప్రాజెక్టుపై హరీశ్‌రావు సవాల్
- రూ.25 వేల కోట్లు ఖర్చు చేయడం దేనికి?



**హైదరాబాద్,అక్టోబర్26 (ప్రజావినికిడి):**
తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి ఎత్తిపోతలు లేకుండా గురుత్వాకర్షణ శక్తితో నీటిని తరలించి చూపిస్తే తాను రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అలా నీటిని తీసుకురాలేకపోతే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారుమిగతాది 2లో...

# ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ సమష్టిగానే తీసుకున్నాం!

సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘం



2లో.

# రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ భేటీ

- తెలంగాణ రాజకీయ అంశాలపై చర్చించినట్టు సమాచారం



2లో.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

(మొదటి పేజి తరువాయి)

ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారు. తుపాను గమనాన్ని, ప్రభుత్వ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు.

భారత వాతావరణ విభాగం (×వీణ) హెచ్చరికల ప్రకారం, అర్ణబ్ తుపాను రేపటికల్లా తీవ్ర తుపానుగా బలపడి రాష్ట్రంపై ప్రభావం చూపనుంది. ఈ నెల 28వ తేదీన బాపట్ల-విశాఖ మధ్య యానాం వద్ద ఇది తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో రేపు మధ్యాహ్నం నుంచి ఉత్తర కోస్తాంధ్ర, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

ఈ నెల 28, 29 తేదీల్లో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు, సహాయక చర్యలు

తుఫాన్ నేపథ్యంలో ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు (షెల్టర్లకు) తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులు, బాలింతలు, చిన్నారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,711 మంది గర్భిణీలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభావిత జిల్లాల్లో వైద్య బృందాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 7 ఎన్డీఆర్ఎఫ్, 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను 11 జిల్లాల్లో మోహరించాలని, అదనపు బలగాలను ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల్లో రిజర్వ్‌లో ఉంచాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, నౌకాదళం, కోస్ట్‌గార్డ్ సేవలను కూడా వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

**వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**

తుపాను వల్ల పంట నష్టం జరగకుండా చూడాలని, ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా రైతులకు సహకరించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారు. రాష్ట్రంలో సుమారు 1.82 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించేందుకు సిబ్బందిని, సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, రేషన్ సరకులు అందుబాటులో ఉంచాలన్నారు.

తుపాను గమనాన్ని బట్టి ప్రతి నాలుగు గంటలకూ ప్రజలకు హెచ్చరికలతో కూడిన బులెటిన్ జారీ చేయాలని సీఎం ఆదేశించారు. గత తుపానుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. తుపాను తీవ్రతను బట్టి ప్రభావిత ప్రాంతాల్లోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలి

(మొదటి పేజి తరువాయి)

భాషాభివృద్ధికి దివంగత ఎన్టీ రామారావు అందించిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలోనే తొలి హెల్త్ యూనివర్సిటీని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ప్రశంసనీయమని అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించిన ఆయన మానవతా దృక్పథాన్ని గుర్తుచేశారు.

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని రాధాకృష్ణన్ తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కొత్త పరిష్కారాలు కనుగొనేందుకు వర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలని సూచించారు.

వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యం పెరుగుతున్నప్పటికీ, వైద్యులు మానవత్వాన్ని ఎన్నడూ మరువరాదని ఆయన హితవు పలికారు. రోగుల పట్ల కరుణ, మానవత్వం, ఆత్మీయత చూపడమే వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, దాని దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్యులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ అక్టోబర్ :26(ప్రజావినికిడి)::** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వేర్వేరుగా సమావేశమయ్యారు. తొలుత తన సతీమణి జానకి శుక్లాతో కలిసి రాష్ట్రపతి ముర్మును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన రాజకీయ అంశాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్టు సమాచారం. రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ సమావేశమైన చిత్రాలను గవర్నర్ కార్యాలయం, రాష్ట్రపతి భవన్, ప్రధానమంత్రి కార్యాలయ వర్గాలు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాయి.

# జ్ఞానేశ్‌ను తొలగించమని మోదీకి చెప్పండి!

**: ఢిల్లీ వ్యాపారులతో రాహుల్ గాంధీ**

ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగిస్తే, తాము తలపెట్టిన ఆందోళనను 30 సెకన్లలోనే విరమించుకుంటామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలో విపక్ష 'ఇండియా' కూటమి తలపెట్టిన భారీ నిరసనను వాయిదా వేయాలని వ్యాపారులు కోరిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వివరాల్లోకి వెళితే, ఎలక్టోరల్ రోల్స్‌లో ప్రత్యేక సవరణలకు (ా×=) సంబంధించి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. అయితే, నవంబర్ 8న దీపావళి, 6న ధన్‌తేరస్ ఉన్నందున, పండుగ సీజన్‌లో ఈ ఆందోళన నిర్వహిస్తే వ్యాపార కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల దాదాపు రూ.10,000 కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని, కాబట్టి నవంబర్ 10 తర్వాత నిరసన చేపట్టాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాసింది. వ్యాపారుల అభ్యర్థనను రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. ఈ విషయంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వం మెట్రోను మూసివేసి, రోడ్లకు సీల్ వేసి, రాజధానిని లాక్‌డౌన్ చేసిందని, దొంగిలించబడిన ఓటుతో ఏదీ సురక్షితం కాదని విమర్శించారు. అనంతరం వ్యాపారులతో మాట్లాడుతూ, "నిందితుడు నంబర్ 4 అయిన జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించమని మోదీకి చెప్పండి. 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి" అని తేల్చిచెప్పారు.

కేవలం ధన్‌తేరస్ రోజునే ఢిల్లీ మార్కెట్లలో సుమారు రూ.25,000 కోట్ల టర్నోవర్ జరుగుతుందని అంచనా. ఇంతటి కీలక సమయంలో ఆందోళన చేపట్టడంపై వ్యాపార వర్గాలు ఆందోళన చెందుతున్నప్పటికీ, సీఈసీ రాజీనామా విషయంలో వెనక్కి తగ్గేది లేదని విపక్షాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ సమష్టిగానే తీసుకున్నాం!

**న్యూఢిల్లీఅక్టోబర్ :26(ప్రజావినికిడి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలన్నీ సమష్టిగా, ఏకగ్రీవంగానే తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చింది. ఈ మేరకు న్యాయస్థానంలో ప్రతివాద అఫిడవిట్ దాఖలు చేసింది. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్ల అభిప్రాయాలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివాదం తెరపైకి వచ్చింది. దీనిపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించగా, తాజాగా తన వాదనలను సమర్పించింది. కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం6లో ఎలాంటి మార్పులు చేయలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఉపయోగిస్తున్న ప్రకటన పత్రం ఫారం6కు భిన్నమైనదని వివరించింది. ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగానే జరుగుతాయని పేర్కొంది. ఓటర్ల వివరాల పరిశీలనలో కొన్ని పత్రాలు అవసరమైన సందర్భాల్లో బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపింది. ఈ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలన్న అభ్యర్థన చట్టపరంగా సమర్థనీయం కాదని కూడా ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో వాదించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు తదుపరి విచారణలో నిర్ణయాలు తీసుకునే విధానాన్ని పరిశీలించనుంది.

# తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపుపై ఫడ్నవీస్ సానుకూలం



(మొదటి పేజి తరువాయి)

తీసుకునే ముందు అన్ని అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉందని అన్నారు.

ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథిగృహంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ఫడ్నవీస్‌తో సోమవారం సమావేశమైంది. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం బ్యారేజీ ఎత్తు 148 మీటర్లుగా ఉంది. అయితే, ఆ ఎత్తుతో ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే 152 మీటర్లకు పెంచాలని కోరుతోంది.

**అధ్యయనానికి అధికారుల కమిటీ**

బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలు, పరిహారం వంటి అంశాలపై రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. అవసరమైతే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని సూచించారు. కేంద్ర జల సంఘం కూడా తన పరిధిలో సాంకేతిక అంశాలను పరిశీలించనుంది.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. గిరిజన, అటవీ ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టు కీలకమని రేవంత్‌రెడ్డి వివరించారు. బ్యారేజీ వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు అక్కడి నిబంధనల ప్రకారం పూర్తి పరిహారం చెల్లిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.

బ్యారేజీ ఎత్తు ఖరారైతే తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించే మార్గం రూపకల్పన, భూసేకరణ వంటి పనులను వేగవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. చర్చలు సానుకూలంగా సాగినా.. నిర్మాణానికి తుది అనుమతి లభించిందని ఇప్పుడే చెప్పలేం. అధికారుల అధ్యయనం, తదుపరి చర్చల తర్వాతే దీనిపై స్పష్టత రానుంది.

# గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తా!

.

సోమవారం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలు, నీటి లభ్యతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. **నీటి లభ్యతపై స్పష్టత ఇవ్వాలి** తుమ్మిడిహెట్టి వద్ద తెలంగాణకు అవసరమైన నీరు అందుబాటులో లేదని గతంలోనే కేంద్ర జల సంఘం పలుమార్లు తెలిపిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. అక్కడ నీటి లభ్యతపై స్పష్టత లేకుండా ప్రాజెక్టు కోసం రూ.25 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను బహిర్గతం చేయాలని కోరారు.

మహారాష్ట్రతో చర్చలు జరపడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎంత నీరు అందుబాటులోకి వస్తుంది? ఎంత ఆయకట్టుకు సాగునీరు అందుతుంది? నీటిని ఎల్లంపల్లికి ఎలా తరలిస్తారు? అనే అంశాలపై ప్రభుత్వం సాంకేతిక వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు. **కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగించాలి** రాష్ట్రంలో సాగునీటి నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. దేవాదుల, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల నిర్వహణపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు ప్రారంభించాలని కోరారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, రైతులకు సాగునీటి సరఫరాపై ప్రభుత్వం సమగ్ర వివరాలు వెల్లడించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గురుత్వాకర్షణ శక్తితో నీటిని తరలించవచ్చన్న ప్రతిపాదనను సాంకేతిక ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు.

# గంజాయి మత్తులో ఆరేళ్ల బాలికపై హత్యాచారం

(మొదటి పేజి తరువాయి)

స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సంతనూతలపాడు మండలం ఓ గ్రామానికి చెందిన దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఉపాధి నిమిత్తం వారు హైదరాబాద్ వెళుతూ తమ కుమార్తె(6)ను చదలవాడలోని అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లారు. భార్యాభర్తల మధ్య వివాదాల నేపథ్యంలో ఒంగోలు మండలం గుడిమెళ్లపాడుకు చెందిన అజ్జం ఆనంద్(27).. బాలిక అమ్మమ్మ ఇంటికి పక్కనే ఉన్న తన అమ్మమ్మ పేరమ్మ ఇంట్లో మూడు నెలలుగా ఉంటున్నాడు.

ఈ క్రమంలో బాలిక అమ్మమ్మ ఇంటికి ఆనంద్ తరచూ వెళుతుండేవాడు. అప్పుడప్పుడూ అక్కడే తింటూ రోజూ చిన్నారితో ఆడుతూ ఉండేవాడు. ఈక్రమంలో ఆదివారం అర్ధరాత్రి బాలిక తన అమ్మమ్మ, పిన్నిలతో కలిసి నిద్రిస్తున్న సమయంలో.. ఆనంద్ వచ్చి ఆ చిన్నారిని చేతులపై పడుకోబెట్టుకొని తన అమ్మమ్మ పేరమ్మ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఆ బాలిక నోట్లో గుడ్డ కుక్కి లైంగికదాడికి పాల్పడ్డాడు. చిన్నారి అపస్మారక స్థితిలోకి జారిపోవడంతో భయపడిన నిందితుడు ఎదురుగా ఉన్న ఓ ఇంట్లోని కుర్చీలో బాలికను కూర్చోబెట్టి, ఆ ఇంటి మచ్చుపై దాక్కొన్నాడు. అప్పటికే బాలిక కోసం ఆమె అమ్మమ్మ, పిన్ని, కొందరు కాలనీవాసులు వెతుకులాట ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు త్వరలో ఫైనల్ బిల్లులు!

**అక్టోబర్ :26(ప్రజావినికిడి):**తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిర్మాణం పూర్తిచేసుకుని ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి త్వరలోనే ఆ మొత్తాన్ని జమ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఇల్లు పూర్తయినా ఫైనల్ బిల్లు ఇంకా రాలేదని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు పక్కా గృహాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున, మొత్తం రూ.40 వేల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. మొదటి విడతలో ఇళ్లు మంజూరు కాని అర్హులైన పేదలు నిరాశ చెందవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, మూడు, నాలుగో విడతల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రకటనతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని, తుది చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. త్వరలోనే తమ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయన్న నమ్మకం వారిలో వ్యక్తమవుతోంది.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి తరువాయి)

ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర పరిధిలోని విద్యుత్ ప్రసార వ్యవస్థను ఆధునీకరించి, బలోపేతం చేస్తారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.27,370 కోట్లు. ఇందులో 33 శాతం గ్రాంటుగా కేంద్రం అందిస్తుండగా, మిగిలిన మొత్తాన్ని జర్మనీకి చెందిన అభివృద్ధి బ్యాంకు (కేఎఫ్‌డబ్ల్యూ) నుంచి తక్కువ వడ్డీకి రుణం కింద సమకూర్చుకోవాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది. 2029-30లో మొదటి దశను ప్రారంభించే అవకాశాలున్నాయని కేంద్ర వర్గాలు తెలిపాయి.

2032-33 నాటికి రాష్ట్రాల విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ల ద్వారా 135 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు సెప్టెంబరు 30న కేంద్ర క్యాబినెట్ రూ.1.86 ట్రిలియన్ల పెట్టుబడితోగ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశను ఆమోదించిన విషయం తెలసిందే. ఈ మొత్తం పెట్టుబడిలో రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీ ప్రాజెక్టులకు రూ.1.36 ట్రిలియన్లను ఆమోదించగా.. 50 గిగావాట్-గంటల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు రూ.50 వేల కోట్లు కేటాయించారు. రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం రూ.54,082 కోట్ల మేరకు ఆర్థిక మద్దతును ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది.

ఈ ప్రాజెక్టును ఏడేళ్ల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ట్రాన్స్‌కో దీనిని అమలు చేస్తుంది. ఈ ప్రాజెక్టుతో రాయలసీమకు అధిక లబ్ధి చేకూరనుంది. కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ అధికంగా ఉన్నందున, ప్రధానంగా ఈ ప్రాంతాలను కేంద్రీకరించి సబ్ స్టేషన్లు, లైన్లు నిర్మించనున్నారు.

ప్రాజెక్టులో భాగంగా జరిగే నిర్మాణ పనులు

ఈ ప్రాజెక్టులో భాగంగా 7,872 సర్క్యూట్ కి.మీ. 400 కేవీ విద్యుత్ లైన్లు ఏర్పాటవుతాయి. 9,500 ఎంవీఏ సామర్థ్యంతో ఐదు కొత్త సబ్ స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే సుమారు 13 వేల మెగావాట్ల విద్యుత్ ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం లభిస్తుంది. ప్రస్తుతం ట్రాన్స్‌కో నెట్‌వర్క్ సామర్థ్యం సుమారు 18 వేల మెగావాట్లు కాగా, రాష్ట్ర డిమాండ్ అంచనాలకు అనుగుణంగా 2036 నాటికి 36 వేల మెగావాట్ల నెట్‌వర్క్ అవసరమని సీఈఏ (కేంద్ర విద్యుత్ సంస్థ) అంచనా వేసింది. దీన్ని అందుకునేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ఉపయోగపడుతుంది. 400 కేవీతోపాటు 220 కేవీ, 132 కేవీ సామర్థ్యం గల అత్యాధునిక గ్యాస్ ఇన్సులేటెడ్ లేదా ఎయిర్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేస్తారు. వందల కిలోమీటర్ల మేర హై-వోల్టేజ్ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేస్తారు.

ఎక్కడెక్కడంటే..?

సత్యసాయి జిల్లాలోని మదిగుబ్బ, తలుపులలో చెరో ఐదు గిగావాట్ల సామర్థ్యం మేరకు మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. కడప జిల్లాలోని పోరుమామిళ్లలో ఒక గిగావాట్ మేరకు సామర్థ్యాన్ని నిర్మిస్తారు. ప్రకాశం జిల్లా రామాయపట్నం, ఏలూరు జిల్లా కొప్పాకలో కూడా కొత్తగా 400 కేవీ సబ్‌స్టేషన్లను నిర్మించాలని ప్రతిపాదిస్తున్నారు. గత నెలలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశ పథకానికి ఆమోదం లభించినప్పటికీ ఏపీకి సంబంధించి వివిధ ప్రాజెక్టులకు అనుమతులు లభించలేదు. ప్రస్తుతం అన్ని అనుమతులూ లభించడంతో 2029-30 నాటికి ప్రాజెక్టు మొదటి దశ అమలయి తీరుతుందని అధికారవర్గాలు తెలిపాయి. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని రోడ్డం-పెనుకొండ, గోరంట్ల, ఓడిచెరువు-అమడగూరు, కొండికొండ; ప్రకాశం జిల్లాలోని రాజుపాలెంలో పునరుత్పాదక ఇంధన జోన్లను గుర్తించారు.

ప్రధాన ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టుతో గ్రీన్ ఎనర్జీ రవాణా సులభతరం కావడం వల్ల విద్యుత్ నష్టాలు తగ్గి, రాష్ట్ర డిస్కమ్‌లకు డబ్బు ఆదా అవుతుంది. రాష్ట్రంలో అవసరానికి మించి ఉత్పత్తి అయ్యే గ్రీన్ పవర్‌ను ఇతర రాష్ట్రాలకు సులువుగా ఎగుమతి చేసే వీలు లభిస్తుంది. గ్రిడ్ భద్రత, లైన్ల కనెక్టివిటీ పక్కాగా ఉండటంతో పెద్ద ఎత్తున సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు చేపట్టే ప్రైవేట్ సంస్థలు రాష్ట్రానికి పెద్ద ఎత్తున రావడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 27 అక్టోబర్ 2026

# షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు పార్కింగ్ స్థలం కేటాయించాలి

## ప్రజల ఇబ్బందులు తొలగించాలి -ఆర్డీఓకు టీఆర్‌పీ నాయకుల వినతి




**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణలోని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎమ్మె సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం షాద్‌నగర్ ఆర్‌డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్‌డీఓకు టీఆర్‌పీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.
షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు ప్రతిరోజూ అనేకమంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, ఫిర్యాదులు చేసేందుకు, ఇతర పనుల నిమిత్తం వస్తుంటారని నాయకులు తెలిపారు. అయితే పోలీస్ స్టేషన్ సమీపంలో ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాలను నిలిపేందుకు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీంతో వాహనాలను రోడ్ల పక్కన నిలిపివేయాల్సి వస్తోందని, ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో పాటు రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వివరించారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో పోలీసు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో అందుబాటులో ఉన్న అనువైన స్థలాన్ని పరిశీలించి, ప్రజల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని కోరారు. పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపితే ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌పీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎమ్మె సంతోష్,మహిళా అధ్యక్షురాలు గుల్ల లక్ష్మి, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రాములు,ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు ఆవ జగన్, రవికుమార్,హరిప్రసాద్,భీమారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి

## వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు,ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలి

## అధికారులకు జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం






**రాజేంద్రనగర్ (ప్రజావినికిడి): అక్టోబర్ 26,** పట్టణ పేదల ఆర్థిక అభ్యున్నతికి, వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగుదలకు ప్రాధాన్యమివ్వాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం యూసీడీ కార్యకలాపాలపై డీపీఓలు, సీఓలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కొత్త స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) ఏర్పాటు, బ్యాంకు లింకేజీ, మోడల్ మార్కెట్ల అభివృద్ధి,వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక స్ట్రీట్ వెండింగ్ జోన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతం చేయాలని, వాటికి బ్యాంకు లింకేజీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

# పేదల హక్కుల కోసం పోరాడిన విప్లవకారుడు పాషా నరహరి

## భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన మహానేత: సీపీఎం నాయకులు



**రాజేంద్రనగర్, (ప్రజావినికిడి):** ,పేద ప్రజల హక్కుల కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు పాషా నరహరి అని సీపీఎం రాజేంద్రనగర్ మండల కమిటీ నాయకుడు బి. వెంకటయ్య అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి లో పాషా నరహరి 37వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. వెంకటయ్య మాట్లాడుతూ, పాషా నరహరి పేదలు,కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంపిణీ చేయాలనే డిమాండ్‌తో పోరాటాలు సాగించారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర గ్రామాల్లో భూస్వాములు, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కూలీనాలి చేసుకునే పేదలకు అండగా నిలిచి,వారి హక్కుల సాధన కోసం కృషి చేశారని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను ఓర్వలేక కాంగ్రెస్,బీజేపీ నాయకులు నమ్మించి హత్య చేయించారని వెంకటయ్య ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడిన పాషా నరహరి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కుమ్మరి బిక్షపతి అధ్యక్షతన, మైలార్‌దేవ్‌పల్లి యూత్ ప్రెసిడెంట్ దీపక్, బోనాల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి చంద్రయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహీం,భాష, ప్లంబర్ భాషతో పాటు అడ్డ కమిటీ,వట్టపల్లి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. :టి.కరుణాకర్




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ లెక్చరర్ల ఫోరం అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ టీ.కరుణాకర్ నియమితులయ్యారు. తెలంగాణ లెక్చరర్ల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి,ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన టీ.కరుణాకర్‌కు తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్‌లో కీలక బాధ్యతలు అప్పగించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీ.కరుణాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన తెలంగాణ లెక్చరర్ల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తివెంకటస్వామి,అధ్యక్షుడు రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రాడ్యుయేట్ల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో గ్రాడ్యుయేట్లు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కరుణాకర్ పిలుపునిచ్చారు.

# ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

## ప్రధాని మోదీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం: బీజేపీ నేతలు





**శంషాబాద్, (ప్రజావినికిడి): అక్టోబర్ 26,**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం శంషాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రత్నం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీని,ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు విధానాలు,ప్రజా సమస్యలకే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాపయ్య గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి,మహేందర్, వై.శ్రీధర్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ నాయకులు వెంకటేశ్ గుప్తా, వంశీకృష్ణ,విఠల నరసింహ, మోహన్ సింగ్, మోటే శ్రీను, నరసింహ యాదవ్, శ్రీనివాస్ చారి, హరీష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్, నరసింహ,నవీన్ తదితర జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం..

## 62 మంది స్వచ్ఛంద రక్తదానం..






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం రక్తదాన శిబిరాన్నినిర్వహించారు. పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,సిపి తరుణ్ జోషి ఐపీఎస్,షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేంద్ర పర్యవేక్షణలో, షాద్‌నగర్ ఏసీపీ ఆధ్వర్యంలో జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఏసీపీతో పాటు జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్‌హెచ్‌ఓలు) హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 62 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. వీరిలో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన నలుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు సైతం రక్తదానం చేసి,ప్రజాసేవ పట్ల తమ నిబద్ధతను,మానవతా విలువలనుచాటిచెప్పారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ,వారి ఆరోగ్యంపై శ్రద్ధతో పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానంఎంతోకీలకమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని మరింత పెంపొందిస్తాయని ఈ సందర్భంగాపేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం పోలీసు శాఖలోనినిబద్ధత,త్యాగం,సేవాభావం, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది.

# జిల్లాకు మంజూరైన కోర్టును ఏటూరునాగారం తరలించాలి

## కొమరం భీం వర్ధంతి వేడుకల్లో తుడుం దెబ్బ డిమాండ్



**వాజేడు,అక్టోబర్ 27,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు మంజూరు చేసిన కోర్టు భవనాన్ని షెడ్యూల్డ్ ఏరియాలోని ఆదివాసీ ప్రజలకు,అలాగే ఈ ప్రాంతంలో నివసించే ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏటూరునాగారంలోనే నిర్మించాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రేగ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుడుందెబ్బ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరం భీమ్ 86వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ విధంగా మాట్లాడారు. ఏటూరునాగారంలో కోర్టు నిర్మాణం చేపట్టినట్లయితే కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల ప్రజలకు సుమారు 30 కిలోమీటర్ల పరిధిలోనే కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, ప్రయాణ ఖర్చులు,ఆర్థిక భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పేదలు, వృద్ధులు, మహిళలు, గిరిజన ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏటూరునాగారంలోనే కోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వంలోని పెద్దలు గిరిజన ప్రాంతాల ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో ఈ ప్రాంత మంత్రి చొరవ చూపాలని, కోర్టును ఏటూరునాగారంలో నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. జల్ జంగిల్ జమీన్,నీరు, అడవి,భూమి, కోసం ఉద్యమించి సాధించిన గిరిజన చట్టాలు, హక్కులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పూర్తిస్థాయిలో ఉండడం లేదని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు పక్కదారి పడుతున్నాయని అన్నారు. కొమరం భీం చూపించిన పోరాట మార్గంలోనే యువత నడవాలని కోరారు. అందుకు ప్రతి గ్రామంలోని యువకులతో గ్రామ కమిటీలు వేయాలని తుడుందెబ్బ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం చంటి, ఉపాధ్యక్షులు పద్దం సుధాకర్,జిల్లా కార్యదర్శి ఎట్టి చంద్రశేఖర్ , మండల అధ్యక్షులు అట్టం శివకృష్ణ,ఎఎస్ యు,అధ్యక్షులు, గొంది మోరళీకృష్ణ, ఉపాధ్యక్షులు అట్టం సంపత్ కుమార్,ప్రధాన కార్యదర్శి మోడెం సందీప్,వర్కింగ్ ప్రసిడెంట్ ఆలం సురేష్, ఉపాధ్యక్షులు గొంది యోగేశ్వరావు,కార్యదర్శి గొంది మల్లిఖానరావు, ఆదివాసీ సీనియర్ నాయకులు బొదెబోయిన సురేష్,పోడెం సంతోష్, తదితరులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఏజెన్సీలో రెవెన్యూ,ఫారెస్ట్ భూ సర్వేలు ఆపండి




**వాజేడు,అక్టోబర్ 27,(ప్రజావినికిడి):** వాజేడు మండలంలోని గ్రీవెన్స్ డే లో ఎఎన్ఎస్, ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభలు నిర్వహించకుండా భూసర్వేలు చేస్తున్న రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కలిసి చట్టవిరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారు దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అలాగే వాజేడు గ్రీవెన్స్ డే లో ఆదివాసీ నాయకులు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా గ్రీవెన్స్ డే లో ఇచ్చిన వినతిపత్రాలు అన్ని ఒక మూలకు పడేసి చట్టాన్ని తుంగలో తొక్కి చట్టవ్యతిరేక కార్యక్రమలు చేస్తున్నారు ప్రభుత్వ భూమినీ అన్యాక్రాంతం చేస్తున్నారూ కనుక తక్షణమే కలెక్టర్ స్పందించాలని స్పందించి చట్టాన్ని ఉల్లంఘించినా అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎఎన్ఎస్, ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, వాజేడు మండల కార్యదర్శి యలం.అశోక్ వాజేడు మండల కార్యదర్శి తల్లాడి ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి విచ్చేసిన

## రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావుకు బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన స్వాగతం





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**సోమవారం రోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్,గాయత్రి భవన్ వేదికగా 'బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో మహబూబ్ నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ పట్టభద్రుల విధాన మండలి (మీజ) నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు అదేవిదంగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రాంచందర్ రావు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగా రెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన పట్టభద్రులందరూ ఈ ఓటరు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు ప్రతి పట్టభద్రుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు, అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్ రావు,కార్యదర్శి నందిరాజు లక్ష్మీనారాయణ, నారాయణ రావు మరియు డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్ రావు,రాష్ట్ర చేనేత మోర్చా కో కన్వీనర్ రఘు రామ్ నేత, డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు శంకరయ్య గౌడ్,రవి శంకర్, శ్రీనివాస్ శర్మ, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మాన్ ఘాట్ లోని శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇతరులు

## 290 కోట్లు దాటిన మహిళల ఉచిత బస్సు ప్రయాణాలు.. రేవంత్ రెడ్డి స్పందన

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఓ కీలక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు ఇప్పటివరకు ఏకంగా రూ.10,000 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. పథకం ప్రారంభమైన నాటి నుంచి సుమారు 28 నెలల్లో 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపింది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజూ 35 లక్షల మందికి పైగా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. దీనివల్ల టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల వాటా 40 శాతం నుంచి 67 శాతానికి పైగా పెరిగింది. మహిళల నుంచి వస్తున్న భారీ స్పందనతో మొత్తం ఆక్యుపెన్సీ రేటు కూడా 69 శాతం నుంచి 98 శాతానికి చేరడం విశేషం. తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఈ పథకాన్ని ప్రారంభించామని ప్రభుత్వం పలు సందర్భాల్లో గుర్తుచేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ... మహాలక్ష్మి పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు, స్వావలంబనకు ప్రతీక అని పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ.?

**ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని అధికారులు..**
**వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలున్నాయంటూ ఆరోపణలు.. -కమిషనర్ స్పందించేనా.?**










**హైదరాబాద్,(ప్రజావినికిడి):** తీరని ప్రజా సమస్యలు.. స్పందించని అధికారులు.. అక్రమ నిర్మాణాలపై అంతులేని ఫిర్యాదులు! కూకట్‌పల్లి జోన్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అక్రమ నిర్మాణాలపై స్థానికులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఫిర్యాదులపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### పేరు మారినా.. పరిస్థితి మారలేదా?

జీహెచ్ఎంసీ నుంచి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోకి మారిన తర్వాత కూడా కూకట్‌పల్లి జోన్‌లో పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మారినా వ్యవస్థలోని లోపాలు మాత్రం కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలకు కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### డీసీ బిజీ.. ఏసీపీ ఎక్కడ.?

జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, క్షేత్రస్థాయి తనిఖీల విషయంలో సంబంధిత అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.డీసీ అందుబాటులో ఉండటం లేదని, ఏసీపీ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాల నియంత్రణ బాధ్యత ఎవరు నిర్వహిస్తున్నారనే ప్రశ్నకు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

### ఫిర్యాదుదారులకు సమాధానాలేవీ?

అక్రమ నిర్మాణాలు, షెడ్లపై ఫిర్యాదులు చేసిన స్థానికులు వాటిపై తీసుకున్న చర్యల వివరాలు తెలుసుకునేందుకు కార్యాలయాలను ఆశ్రయిస్తున్నప్పటికీ స్పష్టమైన సమాచారం లభించడం లేదని ఆరోపిస్తున్నారు. కొందరు ఫిర్యాదుదారులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అంశాలపై సంబంధిత అధికారులు స్పందించి, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

### ఆల్విన్ కాలనీలో అక్రమ నిర్మాణాలు:

ఆల్విన్ కాలనీ సర్కిల్51 పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయంటూ ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాలకు సంబంధించిన వివరాలు ఇవి: ఆల్విన్ కాలనీ: లాస్ట్ బస్ స్టాప్ సమీపంలోని ప్లాట్ నంబర్ 128/సి., హైదర్‌నగర్ హెచ్ఎంటీ హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 422., అడ్డగుట్ట సొసైటీ,వెస్ట్రన్ పార్ట్‌లో ప్లాట్ నంబర్ 101సి, ఈస్ట్రన్ పార్ట్‌లో ప్లాట్ నంబర్లు 101సి,102సి. ఈ నిర్మాణాల అనుమతులు, భవన నిర్మాణ నిబంధనల అమలు, సంబంధిత ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

### కమిషనర్ స్పందిస్తారా?

కూకట్‌పల్లి జోన్‌లో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులను ఉన్నతాధికారులు సమీక్షించి, అవసరమైన చోట క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఫిర్యాదుల స్థితిగతులను ప్రజలకు తెలియజేసే పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలకు సంబంధిత అధికారులు ఏమి సమాధానం చెబుతారు? ఫిర్యాదులపై చర్యలు ఎప్పుడు చేపడతారు? ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా? ఈ ప్రశ్నలకు అధికారుల స్పందనతో పాటు వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**మరిన్ని ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల వివరాలు, సంబంధిత ఫిర్యాదులపై తదుపరి కథనంలో..**

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత.

**. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..**





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, పశువుల సంరక్షణ,వైద్య శిబిరాల నిర్వహణ, వ్యవసాయ ప్రణాళిక, విద్యుత్ సరఫరా అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి సమస్యలను గుర్తించి,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు తాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రానున్న రబీ సీజన్‌లో వేరుశెనగ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఆడియో,వీడియో మాధ్యమాల ద్వారా వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు సూచనలు అందించాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, ఓవర్‌లోడ్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలనిఅవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 39, ఇతర శాఖలకు సంబంధించి 37, మొత్తం 76 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి,చంద్ర రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి బోధనలు సమాజానికి మార్గదర్శకం

**జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి..**






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ధర్మం,నీతి, సత్యం,ఆదర్శ జీవన విలువలను సమాజానికి బోధిస్తుందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం,ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహర్షి వాల్మీకి బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కేశురామ్, అధికారులు, సిబ్బంది,వాల్మీకి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

### ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన నలమాద హరీష్



**అనంతగిరి, అక్టోబర్ 26:(ప్రజావినికిడి):**
అనంతగిరి గ్రామంలోని అమీనాబాద్ పాత ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ ఏడవ వార్డుకు చెందిన నలమాద హరీష్ కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీలోని ఇళ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు పేద కుటుంబాలు ఇళ్లకు సంబంధించి 40 సంవత్సరాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.ఎస్సీ కాలనీ ప్రజలకు ఇబ్బందులు తొలగించి, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నలమాద హరీష్ విజ్ఞప్తి చేశారు..ఈ సందర్భంగా కాలనీ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నలమాద హరీష్‌కు పలువురు స్థానికులు కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఛలో ఢిల్లీ ని విజయం చేయండి

### రాంభూపాల్ రెడ్డి ఏఐసీసీ పరిశీలకులు ,వినోద్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు






**నల్గొండ అక్టోబర్.26 (ప్రజావినికిడి):**
ప్రక్రియలో జరిగిన ఓటు చోరీని నిరసిస్తూ నవంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి తెలిపారు.సోమవారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవన్ లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సమావేశం నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ మోదీ,అమిత్ షా, సీసీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లు కుట్ర పూరితంగా దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్లను తొలగించారని ఇది దేశానికి ప్రజా సామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.గత 12 సంవత్సరాల మోదీ పాలనలో దేశంలో స్సీ ,స్టేటస్ ,ఓబీసీ , మైనార్టీలు,ఆదివాసులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని దేశంలోని జంజి కూడా బీజేపీ పాలనపై విసుగు చెందారని అందుకే ఓట్ చోరికి పాల్పడుతున్నారని విమర్శించారు. సిబిఐ ,ఇది లాంటి చట్టబద్ధమైన స్వతంత్ర్యంగా ఉండాల్సిన జజుజ నీ కూడా దుర్వినియోగానికి పాల్పడిన మోడీ గద్దె దిగాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 1న చలో ఢిల్లీ రాంలీలా మైదాన్ లో జరిగే మహా కూటమి (ఇండియా కూటమి) ర్యాలీకి జిల్లా నుంచి సుమారు 2000 మంది రావాలని పిలుపునిచ్చారు. సీసీ జ్ఞానేష్ కుమార్ ను తక్షణం పదవి నుంచి తొలగించి భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటును కాపాడుకుందాం - దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఛలో ఢిల్లీ చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు...

## పట్టభద్రుల ఓటర్ల నమోదుపై

# బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

### అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి... బీఆర్ఎస్ నాయకులు



**అనంతగిరి, అక్టోబర్ 26:(ప్రజావినికిడి):**
వరంగల్ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు అనంతగిరి మండలంలోని తెల్లబండ తండా, వసంతపురం, కొత్త గోల్ తండా, పాత గోల్ తండా వెంకటరాంపురం, ఖానాపురం గ్రామాల్లో సోమవారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, గింజుపల్లి సురేష్, భూక్యా రాంచంద్రు, బోడ రవి, ఐతనబోయిన శివరాం, ఉయ్యాల రాంప్రసాద్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కల్లాల వద్దకే వ్యాపారుల క్యూ.!

### ప్రభుత్వ మద్దతు ధరకు మించి సన్న ధాన్యానికి డిమాండ్.. క్వింటాకు రూ.4 వేల వరకు చెల్లింపు

### అనంతగిరి మండలంలో తగ్గిన దిగుబడులు.. ముందుగానే పంటను దక్కించుకునేందుకు వ్యాపారుల పోటీ

**అక్టోబర్ 26:(ప్రజావినికిడి):**
సాధారణంగా వరి ధాన్యం విక్రయించాలంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం ఉండాలి.. ఆ తర్వాత కాంటా వేయించుకోవాలి..కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించే వరకు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాలి.కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. రైతుల వద్దకే వ్యాపారులు క్యూ కడుతూ, పంట కల్లాల వద్దే సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు...

**మద్దతు ధరకు మించి కొనుగోళ్లు.!**

అనంతగిరి మండలంలో వానాకాలం సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే తగ్గడంతోపాటు, వర్షాభావ పరిస్థితులు,పెరిగిన ఉష్ణోగ్రతల ప్రభావంతో పంట దిగుబడులు తగ్గినట్లు తెలుస్తోంది.దీంతో అందుబాటులో ఉన్న సన్న ధాన్యానికి మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు ధాన్యం పూర్తిగా ఆరకపోయినా, తేమ ఉన్నప్పటికీ కల్లాల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.ఈ ఏడాది సన్న ధాన్యం క్వింటాకు రూ.4,000 వరకు వ్యాపారులు చెల్లిస్తున్నట్లు రైతు వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణ ప్రభుత్వ



మద్దతు ధరకు అదనంగా బోనస్ కలిపినా, బహిరంగ మార్కెట్‌లో అంతకుమించి ధర లభిస్తుండటంతో రైతులు నేరుగా వ్యాపారులకు విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది...

**దిగుబడులు తగ్గడంతో పెరిగిన డిమాండ్!**

జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడం, అధిక ఉష్ణోగ్రతలు పంటలపై ప్రభావం చూపడం వంటి కారణాలతో ఈసారి ధాన్యం దిగుబడులు తగ్గినట్లు అంచనా.దీంతో సన్న ధాన్యాన్ని ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేసుకునేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది కూడా డిమాండ్ కొనసాగవచ్చన్న అంచనాలతో కొందరు వ్యాపారులు ఇప్పటి నుంచే పంటను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది...

**కొనుగోలు కేంద్రాలకు తగ్గనున్న ధాన్యం?**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకముందే వ్యాపారులు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులతో ఒప్పందాలు చేసుకుంటున్నట్లు సమాచారం తెలంగాణలోని వ్యాపారులతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు సైతం స్థానిక ఏజెంట్ల ద్వారా సన్న ధాన్యం కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.బహిరంగ మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండటంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం పరిమాణం తగ్గే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, కల్లాల వద్ద లభిస్తున్న ధరలు, కొనుగోలు పరిమాణం, రైతులకు వాస్తవంగా అందుతున్న చెల్లింపులపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.మొత్తంగా.. ఒకవైపు దిగుబడుల తగ్గదల రైతులను ఆందోళనకు గురిచేస్తుండగా, మరోవైపు సన్న ధాన్యానికి పెరిగిన డిమాండ్ కొంత ఊరటనిస్తోంది. ప్రభుత్వ మద్దతు ధరకు మించి ధర లభిస్తుండటంతో ఈసారి ధాన్యం కొనుగోళ్ల తీరు ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది.!

# తీర ప్రాంతాల అప్రమత్తం

### 'అర్ణాబ్' తీవ్రతను గుర్తించిన ఇస్రో శాటిలైట్..

### బంగాళాఖాతంలో వేగంగా బలపడుతున్న 'అర్ణాబ్' తుపాను

### ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ

### అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

### తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ. వేగంతో పెనుగాలులు

### తుపాను తీవ్రతను స్పష్టం చేసిన ఇస్రో శాటిలైట్ చిత్రాలు



**అక్టోబర్ 26(ప్రజావినికిడి):**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణాబ్' తుపాను అత్యంత వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాను కదలికలను ఇస్రో శాటిలైట్లు స్పష్టంగా చిత్రీకరించాయి. తుపాను తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు రెడ్-లెవెల్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. దీంతో తీర ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది.వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుపాను సోమవారం (అక్టోబర్ 26) అర్ధరాత్రి నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి, అక్టోబర్ 27 నాటికి అతి తీవ్ర తుపానుగా పరిణామం చెందే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్రో పంపిన ఉపగ్రహ చిత్రాలలో దట్టమైన మేఘాలు, స్పష్టమైన కేంద్రకంతో ఈ తుపాను వ్యవస్థీకృతంగా బలపడుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం ఈ తుపాను తూర్పు-మధ్య, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి ఆగ్నేయంగా సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత పశ్చిమ-వాయవ్య దిశగా కదిలి, ఆ తర్వాత వాయువ్య దిశగా తిరిగి ఏపీ తీరం వైపు ప్రయాణిస్తుందని తెలిపారు.అక్టోబర్ 28వ తేదీ ఉదయం సమయంలో ఈ తుపాను బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, కొన్ని సమయాల్లో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## హైదరాబాద్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు : ఐదు నెలల తర్వాత నేపాలీ ముఠా అరెస్ట్

**హైదరాబాద్(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రే వినయ్ రంజన్ భార్య తనుజా రంజన్ హత్య కేసులో ఐదు నెలల తర్వాత కీలక పురోగతి లభించింది. ఈ దారుణానికి సూత్రధారిగా వ్యవహరించిన ఇంట్లోని పనిమనిషి ధర్మ అలియాస్ కల్పన సహా నలుగురు నేపాలీ నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (గ×ు) దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో, భారత్-నేపాల్ సరిహద్దుల్లో ఐదు నెలల పాటు గాలించి నిందితులను కదలికలను గుర్తించారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం మీడియా సమావేశంలో ఈ అరెస్టుల వివరాలను వెల్లడించారు. నిందితులైన ధర్మ అలియాస్ కల్పన (26), గణేశ్ బి.కె (31), చంద్ర బహదూర్ థమన్ (44), గణేశ్ బహదూర్ షాహి (37)లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని చెప్పారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మే 7, 8 తేదీల మధ్య రాత్రి ప్రశాసన్ నగర్‌లోని తనూజ రంజన్ నివాసంలోకి చొరబడిన నిందితులు, ఆమెను కదలకుండా బంధించి, ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఇంట్లోని 225 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులతో పరారయ్యారు.ఈ కేసులో ఇంట్లో పనిచేసే ధర్మ తిరువా అలియాస్ కల్పన (26) కీలక పాత్ర పోషించింది. నేపాల్‌లోని సుర్ఖేత్ జిల్లాకు చెందిన కల్పన, జూన్ 2025లో బంధువుల ద్వారా హైదరాబాద్ వచ్చి, నెలకు రూ. 20,000 జీతానికి తనూజ ఇంట్లో పనికి కుదిరింది. పనిలో చేరినప్పటి నుంచి పుణెలో ఉంటున్న బికాస్ అనే నేపాల్ జాతీయుడితో ఆమె టచ్‌లో ఉంది. యజమానురాలి ఇంట్లో ఉన్న ఆస్తులు, నగదు, బంగారు ఆభరణాల గురించి బికాస్ తరచూ అడిగి తెలుసుకునేవాడు. ఇంట్లో దోపిడీకి సహకరిస్తే వాటా ఇస్తానని ఆశ చూపడంతో కల్పన అంగీకరించింది.



# రాజకీయాలలో 'భారతీయ ఆత్మ' ఎక్కడ?



భారత రాజకీయ యవనికపై ప్రస్తుతం నడుస్తున్న పరిణామాలు కేవలం సాధారణ ప్రభుత్వ మార్పిడి లేదా ప్రతిపక్షాల విమర్శల చుట్టూ మాత్రమే తిరగడం లేదు. అది అంతకంటే లోతైన, తీవ్రమైన ప్రజాస్వామ్య సంక్షోభాన్ని సూచిస్తోంది. సృష్టి, వినాశనాల మధ్య సాగే మహా తాండవ నృత్యానికి నిర్దిష్టమైన ప్రణాళిక అవసరం లేదని, విశ్వానికి ఆ అడుగులు ముందే తెలుసని కాంగ్రెస్ నాయకుడు రాహు ల్ గాంధీ పేర్కొన్న మాటలు ప్రస్తుత రాజకీయ వాతావరణానికి సరిగ్గా సరిపోతాయి. అధికార పీఠంపై ఉన్న ప్రభుత్వ అణచివేత చర్యలు ఎంతటి తీవ్రమైన స్థాయికి చేరుతున్నాయో, దానికి అంతే స్థాయిలో వీధుల్లో యువత నుంచి తీవ్రమైన తిరుగుబాటు ఎదురవుతోంది. ఈ పరిస్థితులు దేశ రాజకీయ భవిష్యత్తును ఒక సరికొత్త మలుపు తిప్పే సూచనలను స్పష్టంగా కనిపింపజేస్తున్నాయి.నేడు మన కళ్లముందు కనిపిస్తున్న అత్యంత విచారకరమైన నిజమేమిటంటే, వలసపాలన ముగిసి దశాబ్దాలు గడిచినా, భారత పాలనా యంత్రాంగం, రక్షక భట వ్యవస్థలు ఇంకా నాటి ముద్రల నుంచి బయటపడలేకపోవడమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడు చెప్పేదే నిజమని నమ్మి, అతడు తప్పు చేశాడని నిరూపించే బాధ్యత ప్రభుత్వంపై ఉండాలి. కానీ మన దేశంలో ప్రతి పౌరుడినీ అనుమానాస్పదంగా చూడటం, అతడు తన నిర్దోషిత్వాన్ని తాను నిరూపించుకోవాల్సిన పరిస్థితికి నెట్టడం పరిపాటిగా మారింది. పోలీసు బలగాలు సైతం తమ రాజకీయ యజమానుల ప్రయోజనకరం, వారి ఆదేశాలతో శాంతియుత నిరసనకారులు, మహిళలు, విద్యార్థులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేస్తుండటం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దిగజార్చుతోంది. 1977 అత్యవసర పరిస్థితి కాలంలో నటి స్నేహలతా రెడ్డి, సాంకేతిక విద్యార్థి పి. రాజన్ వంటి వారి ప్రాణాలు బలితీసుకున్న నాటి పోలీసు క్రూరత్వం నేటికీ మారలేదనడానికి ప్రస్తుత సంఘటనలే ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. 1977లో జాతీయ రక్షక భట సంఘం ఏర్పాటైనా, అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినా రక్షక భట సంస్కరణలు నెరవేరకుండా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి.ప్రస్తుత మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను, సామాజిక కార్యకర్తలను, విద్యార్థులను ఏళ్ల తరబడి విచారణ లేకుండా జైళ్లలోనే ఉంచడానికి ఉపయోగిస్తున్న నిరంకుశ చట్టాల మూలాలు గత పాలనలోనే ఉన్నాయి. భీమా కోరేగావ్ నిందితులు, శార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్ వంటి వారిపై ఉపయోగిస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, జాతీయ భద్రతా చట్టం, సమాచార సాంకేతిక చట్టంలోని వివాదాస్పద విభాగాలు, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం వంటి వాటిని గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం తెచ్చినవేనన్నది చేదు నిజం. నేడు పాలక ప్రభుత్వం ఆ చట్టాల పదును పెంచి పౌర హక్కులను, విమర్శకుల గొంతులను మరింతగా కాలరాస్తోంది. ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ భద్రతను రక్షించడానికని తెచ్చిన చట్టాలే నేడు పౌరుల ప్రాథమిక హక్కులను తొక్కిపెట్టే ఆయుధాలుగా మారడం ఒక చారిత్రక నిర్ణయం. గతాన్ని సరిదిద్దుకుని, తమ హయాంలో చేసిన పొరపాట్లను అంగీకరించి ప్రాయశ్చిత్తం చేసుకున్నప్పుడే విపక్షాలకు ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించే నైతిక హక్కు దక్కుతుంది.అదే సమయంలో, దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో జరుగుతున్న నిరసనలు, తిరుగుబాట్లు నూతన రాజకీయ చైతన్యానికి సంకేతంగా నిలుస్తున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల ఆక్రోశం, అంతర్జాల మాధ్యమాల్లో పొంగిపొర్లుతున్న యువత ఆగ్రహం వ్యవస్థాగత మార్పును గట్టిగా కోరుకుంటున్నాయి. దేశంలో ప్రధానమైన ప్రదేశంలో 'త్రివర్ణ పతాక ప్రదర్శన'కు అనుమతి నిరాకరించడం, చేతిలో జాతీయ జెండాను చేతబూనిన వారిని కూడా అనుమానించడం చూస్తుంటే, అసలు పౌరుడు దేశభక్తుడో కాదో నిర్ణయించే హక్కు ఎవరికి ఉందనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో తలెత్తుతోంది. ప్రభుత్వం ప్రజల దృష్టిని ఈ ఆందోళనల నుంచి మళ్లించడానికి ఎంత ప్రయత్నించినా, వీధుల్లో వ్యక్తమవుతున్న నిరసన జ్వాలల కాకను కప్పిపుచ్చడం ఏమాత్రం సాధ్యం కావడం లేదు. విదేశాంగ దౌత్యం, అంతర్జాతీయ చమురు ఒప్పందాల మెరుపుల వెనుక దేశీయంగా చెలరేగుతున్న తీవ్ర అసంతృప్తిని కప్పిపుచ్చడం సులభం కాదు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పర్యటనలు, పారిశ్రామిక దిగ్గజాల వ్యాపార వ్యూహాలు ప్రభుత్వానికి కొంత ఊరటనిచ్చినప్పటికీ, స్వదేశంలో మండుతున్న నిరుద్యోగం, అణచివేత సమస్యలకు అవి ఏమాత్రం పరిష్కారం చూపలేవు. విదేశాల్లో భారత్ తన బలాన్ని, ప్రభావాన్ని చాటుకోవాలంటే ముందుగా స్వదేశంలో ఉత్పన్నమవుతున్న రాజకీయ అలజడులను కారుణ్యంతో, రాజ్యాంగబద్ధంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికార బలగాలతో, అణచివేత చర్యలతో నిరసనలను తాత్కాలికంగా ఆపవచ్చేమో కానీ, పౌరుల మనస్సులో రగులుతున్న అసంతృప్తిని చల్లార్చలేరు. రాబోయే రోజుల్లో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు కేవలం సాధారణ అధికార మార్పిడికి మాత్రమే కాకుండా, ఈ నిరంకుశ రాజకీయ సంస్కృతికి ఒక ప్రజా తీర్పుగా మారబోతున్నాయి. ఒకపక్క ప్రతిపక్షాలను ఏకం చేస్తూ రాహుల్ గాంధీ వేస్తున్న వ్యూహాత్మక అడుగులు, మరొకపక్క తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రయోగిస్తున్న అధికార బలగాలు – ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నది మాత్రం సామాన్య పౌరుడేనని స్పష్టమవుతోంది. అవినీతి, పాతకాలపు రాచరికపు పోకడలతో కూడిన రాజకీయాలకు పూర్తి స్వస్తి పలికి, విశాలమైన మరియు క్షమించే గుణం కలిగిన భారతీయ ఆత్మను పునరుద్ధరించడమే నేటి అత్యంత ప్రధానమైన అవసరం. ఈ అణచివేత తాండవం ముగిసిన తర్వాతే, భారత ప్రజాస్వామ్య పుస్తకంలో ఒక సరికొత్త అధ్యాయం, నూతన ఉషోదయం ప్రారంభమవుతుందని ఆశించవచ్చు.

## కళాకారులకు సమాదరణే 'పికాసో'కు నివాళి



కళాకారుడు అంటే జీవితాన్ని కళకు అర్పించిన మహామనీషి. పుట్టుకతోనే కొందరు సృజనశీల కళాకారులుగా ప్రకటితం అవుతారు. సృజన ప్రదర్శన ఓ అద్భుత కళ. మన నిత్య జీవితంలో ఎందరో కళాకారులు మన చరిత్రను, సంప్రదాయ కళలను సుసంపన్నం చేస్తూ చూపరులకు వీక్షణ, వీనుల విందులను వడ్డిస్తున్నారు. పెయింటర్స్, సంగీతకారులు, నాట్యకారులు, శిల్పులు, ఫోటోగ్రాఫర్లు, గాయకులు, రచయితలు, నటులు, డిజిటల్ కళాకారులు లాంటి ప్రత్యేక వర్గానికి చెందిన కళాకారులు తమ జీవితాలను కళలకు అంకితం చేసి ప్రపంచ మానవాళి మహోన్నత మన్ననలు పొందుతున్నారు. ప్రపంచానికి అందాలను అద్దే విలక్షణ నైపుణ్య ఆస్తులు మన కళాకారులు. గతాన్ని వర్తమానానికి అనుసంధానం చేసే వీరులు. వాస్తవాలను తవ్వి తీసే నేర్పరులు. సంస్కృతి వారసత్వాలను రేపటి తరానికి అప్పగించే నిస్వార్థ సేవకులు. గత చరిత్రను మన కళ్ల ముందుంచే ధీరులు. వివిధ వర్గాల ప్రజలను ఏకం చేసే శక్తివంతులు. అనేక అవలక్షణాల కలికాలంలో కళాకారులు మాత్రమే మనకు మనశ్శాంతిని ప్రసాదించే మహానుభావులుగా కళాకారులు వెలకట్టలేని సేవలను అందిస్తున్నారు, తమ తర్వాత తరాన్ని కూడా తయారు చేస్తున్నారు.

# ఏది అనుమానాస్పదం?



పదిహేను మాసాల క్రితం అనుమానాస్పద పరిస్థితుల్లో ఉపరాష్ట్రపతి పదవి నుండి హఠాత్తుగా ఆరోగ్య కారణాల సాకుతో వైదొలిగిన జగదీప్ ధన్ఖడ్ ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాల సందర్భంగా వారి వేదిక మీద కనిపించడం పెద్ద ఎత్తున చర్చకు అవకాశం కల్పించింది. ఓ పక్క బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ధన్ఖడ్ కు ఢిల్లీలో మాజీ ఉప రాష్ట్రపతి హోదాలో గృహవసతి కూడా కల్పించకుండా ఆయనని అవస్త పెడుతున్నదన్న వాదన వినబడుతుంటే బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాలకు ఆహ్వానిస్తే చర్చ జరగకుండా ఎందుకు ఉంటుంది?. అవి మామూలు దసరా ఉత్సవాలు కాదు, ఏటేటా దసరా పండగనాడు ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానమయిన నాగపూ ర్‌లో ఆ సంస్థ స్థాపక దినోత్సవం కూడా జరుగుతుంది, ఈ ఏడాది దసరానాడు మరింత ప్రాధాన్యత లభించడానికి కారణం ఆర్ఎస్ఎస్ శత జయంతి సంవత్సరపు వేడుకల ముగింపు కూడా దీనికి తోడుకావడం. ఈ దసరా నాడు నాగపుర్ లోని రేశిం బాఘ్ మైదానంలో జరిగిన ఇంత ప్రాముఖ్యత గల ఈ ఉత్సవాలకు జగదీప్ ధన్ఖడ్ ను ఆర్ఎస్ఎస్ పెద్దలు ఎందుకు విశేష అతిథిగా ఆహ్వానించినట్టు ? ఈ వేడుకల్లో నాగపూర్ కు అత్యంత ఇష్టులయిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో పాటు ముఖ్య అతిథిగా దయినిక్ జాగరణ్ దిన పత్రిక సంపాదకులు సంజయ్ గుప్తా, ఇజ్రాయెల్ కాన్సులర్ జనరల్ యానివ్ రీవాచ్, సరసన ఆర్ఎస్ఎస్ మహానేత మోహన్ భాగవత్ తో కలిసి వేదికను పంచుకున్నారు ధన్ఖడ్.అసలు కోరి పిలిపించుకుని ఉపరాష్ట్రపతిగా నియమించుకున్న ఒకప్పటి అత్యంత ఇష్టుడు జగదీప్ ధన్ఖడ్ ను మోడీ, అమిత్ షా ద్వయం ఎందుకు అంత అవమానించి బయటకు పంపించారు? ఆ ఇద్దరికి ఇష్టుడు అనడానికి ఆయన ఉప రాష్ట్రపతి కాక ముందు వెలగబెట్టిన వ్యవహారాలే కారణం . మామూలుగా ఉపరాష్ట్రపతి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారు అంటే రెండు రకాల వారిని అని చెప్పుకోవచ్చు. అది రెండువేల ప ద్నాలుగు నుండి . అంతకు ముందు వచ్చిన ఉప రాష్ట్రపతులందరూ ఈ కోవ కు చెందిన వారేం కాదు . మహామేధావులు , గొప్ప నైతికత కలిగిన వారు కూడా ఉప రాష్ట్రపతులుగా పనిచేసిన వారిలో ఉన్నారు . ఉపరాష్ట్రపతి అంత ఆషామాషీ పదవేమీ కాదు .ఆ పదవిలో ఉన్నవారు రాజ్యసభ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు . రాజ్యసభ పెద్దల సభ కదా, పెద్దల సభను ఆదుపు చేసే , సరైన తోవలో నడిపించే బాధ్యత అన్నమాట . మోడీ, అమిత్ షాలు కేంద్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టాక ఇటువంటి పదవులకు రాజకీయంగా ఇక పై క్రియాశీలకంగా ఉంటే తమకు ఇబ్బందిగా తయారవుతారనుకున్న వారిని లేదా తమకు అత్యంత విధేయులుగా నడుచుకునే వారిని నియమించడం మొదలైంది. జగదీప్ ధన్ఖడ్ జనతాదళ్ , కాంగ్రెస్ పార్టీ ల మీదుగా బీజేపీలోకి వచ్చి చేరాక మోడీ రెండవసారి ప్రధానమంత్రి అయిన వెంటనే రెండువేల పందొమ్మిదిలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియమితుడైనాక తక్కువ విధేయతేమి ప్రదర్శించ లేదు . అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతోనూ అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోనూ అనేక మార్లు ఘర్షణ లకు దిగారు . గవర్నర్ పదవిలో ఉంటూ పలుమార్లు ట్విట్టర్ ద్వారా, ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా రాజకీయ అంశాల మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారు పశ్చిమ బెంగాల్ అసలైన ప్రతిపక్ష నాయకుడు అని ఆయనను తృణమూల్ కాంగ్రెస్ ఎద్దేవా చేసే దశకు ఆయన రాజకీయ వ్యాఖ్యలు హద్దులు మీరాయి . అనైతికమైన , జుగుప్సాకరమైన పద్ధతుల్లో తన పేరును పలు సందర్భాలలో ఉచ్చరిస్తున్నారన్న కారణం చేత ధన్ఖడ్ ను మమతా బెనర్జీ ఎక్స్ లో బ్లాక్ కూడా చేశారు. ఒక ముఖ్య మంత్రి తన రాష్ట్ర గవర్నర్ నే బ్లాక్ చేసారంటే విబేధాలు ఏ స్థాయి కి పోయి ఉంటాయో అర్థం చేసుకోవొచ్చు . అంతటి విధేయుడైన ధన్ఖడ్ ను రెండువేల ఇరవై రెండులో ఉపరాష్ట్రపతి పదవికి పోటీలో నిలబెట్టినప్పుడు బీజేపీ ఆయనను కిసాన్ పుత్ర అని ఆకాశానికి ఎత్తేసింది . ఆయన నామినేషన్ దాఖలుకు స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు పెద్ద ఊరేగింపుగా వెళ్లారు . మూడు సంవత్సరాలు గడవక ముందే ఎందుకు ఈ ముచ్చట ముగిసిపోయిందో మరి . ఆయన ఉపరాష్ట్రపతి పదవికి అనుమానాస్పద రీతిలో రాజీనామా చేశారు.వాళ్లు ఎందుకు పంపించారు ? ఆర్ఎస్ఎస్ ఎందుకు ఇంత విశిష్ట ఘట్టంలో ఆయనను మళ్లీ తన వేదిక మీదకు ఆహ్వానించింది ? కొంతకాలంగా బయట చర్చ జరుగుతున్నట్టు బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ కు పొసగడం లేదా? ఈ సమయంలో ధన్ఖడ్ ను ఆహ్వానించడం ఆర్ఎస్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి చేసిన ప్రయత్నంగా సంఘ్ వర్గాలు భావిస్తున్నాయి. గత కొన్నిఏళ్ళుగా ఆర్ఎస్ఎస్ మీద బీజేపీదే పై చేయిగా మారిందన్న అపోహను ధన్ఖడ్ కు ఆహ్వానం పలకడంతో తొలగించినట్టు అయిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి . గత కొద్ది సంవత్సరాలు గా ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్యాపదేశంగానే అయినా చేస్తున్న కొన్ని ప్రకటనలు కేంద్రం లో అధికారం లో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి చురకలు అంటించే విధంగానే ఉంటూ వొచ్చాయి . గత సంవత్సరం దసరా వేడుకల సందర్భం గా మోహన్ భాగవత్ తన ప్రసంగం లో మణిపూర్ రాష్ట్రం లో మత కల్లోలాల పట్ల తన ఆందోళన వ్యక్తం చేసారు. ఒక సంవత్సర కాలం గడిచాక కూడా ఆ రాష్ట్రం శాంతి నెలకొనే పరిస్థితుల కోసం ఎదురు చూడాల్సి వొస్తున్నది అని ఆయన చేసిన వ్యాఖ్యానాన్ని కేంద్ర ప్రభుత్వం అక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు సరయిన రీతిలో పని చెయ్యలేదన్న అర్థం స్ఫురించే విధంగా ఉంది . ఈ ప్రకటన తరువాతనే మోడీ మొదటి సారి మణిపూర్ లో పర్యటించారు.ఇంకో సందర్భంలో మోహన్ భగవత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వైఖరిని ఎత్తి చూపుతున్నట్టు గా ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షాన్ని ప్రతిపక్షంగానే చూడాలి తప్ప దేశద్రోహులుగా కాదు అంటారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వయసు 75 ఏళ్ళకు సమీపిస్తున్న తరుణంలో ఆ వయసు రాగానే అందరూ పదవీ విరమణ చెయ్యాలన్నది ఆర్ ఎస్ ఎస్ నిబంధన అన్న మోహన్ భగవత్ తరువాత మళ్ళీ ఏ కారణం చేతనో అట్లా అనలేదని సవరించుకోవడానికి మధ్యన మోడీ ఒక సారి నాగపూర్ సందర్శించారనే వార్తలు కూడా వొచ్చాయి. ఆర్ ఎస్ ఎస్ అధినేత అనుసరించిన అటువంటి ధోరణి కొనసాగింపుగానే ధన్ఖడ్ ను ఆహ్వానించడం జరిగిందేమో.కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి ఏదయినా కుట్ర జరిగిందా ? ఆ కుట్ర ను అమెరికా నుండి కొన్ని విదేశీ శక్తులు అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ ద్వారా అమలు చేయ్యాలనుకున్నాయా? ఆ కుట్ర లో అనీల్ అంబాని అనే వ్యాపార వేత్త కూడా ఉన్నాడా?. ఇదంతా తెలిసినందుకే ధన్ఖడ్ చేత మోడీ అంత హడావుడిగా రాజీనామా చేయించారా? ధన్ఖడ్ రాజీనామా తరువాత ఇటువంటి కథ ఒకటి పెద్ద ఎత్తున ప్రచారం లోకి వొచ్చింది.అదే నిజం అయి ఉంటే ధన్కడ్ ను ఆర్ ఎస్ ఎస్ తన సభలకు విశిష్ట అతిథి గా ఎందుకు ఆహ్వానిస్తుంది ? మోడీ అంటే ఆర్ ఎస్ ఎస్ కు గిట్టడం లేదనే అనుకుందాం. ఆయనను పదవిలో నుండి దించేసి తమ మాట వినే , తమ బాటలో నడిచే ఇంకో విధేయుడిని చూసుకుంటుంది కానీ తమ బద్ద శత్రువు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చెయ్యడానికి మోడీని దింపే కుట్ర లో భాగస్తుడయితే ధన్ఖడ్ ను ఎందుకు దగ్గరికి రానిస్తుంది ? విదేశీ శక్తుల కుట్ర సంగతేమో కానీ , ఆర్ ఎస్ ఎస్ కు మోడీ నచ్చడం లేదనీ , అదానీకి మాత్రమే లాభం చేస్తున్నందు వల్ల మోడీ అంటే దేశం లోని వ్యాపార వర్గాలన్నిటికీ ఆయన అంటే పడటం లేదనీ , జగదీప్ ధన్ఖడ్ ను కలిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయనీ అనిల్ అంబాని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు చెప్పారనీ , ఆ తరువాత చంద్ర బాబు నాయుడు కుమారుడు లోకేష్ ధన్ఖడ్ ను కలుసుకున్నారనీ ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత విశ్వసనీయత కలిగిన ఒక జిల్లా పత్రిక కథనం.ఇదంతా తెలిసి మోడీ చంద్రబాబు నాయుడు ను పిలిచి నిలదీస్తే అటువంటిదేమీ లేదనీ ఇంకో సారి జరగకుండా చూసుకుంటామని ఏదో పొంతన లేని సమాధానం చెప్పి తప్పించుకున్నారని , అప్పటి నుండే చంద్ర బాబు మోడీ భజన మరింత శృతి మించిందనీ యూ ట్యూబ్ చానళ్ళలో వార్తలొచ్చాయి . ఇటువంటి వార్తలు నిజాలని నిర్ధారించడానికి అవకాశం లేదు . బహిరంగంగా జరిగే వాటిని కుట్రలు అనరు కదా , కుట్రలు రహస్యంగానే జరుగుతాయి . అవి నిర్ధారణ కావు . అంత మాత్రాన నిజం కావనీ అనుకోవలసిన పనిలేదు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి విదేశీ శక్తులు కుట్ర పన్నడం కాదు కానీ మోడీ ని దింపడానికి మాత్రం ప్రయత్నాలు జరిగాయని ఆ క్రమంలోనే ధన్ఖడ్ ఉద్యోగానికి ఎసరు వచ్చిందనీ అనిపిస్తున్నది . మొన్న దసరా నాటి నాగపూర్ వేదిక మీద ధన్ఖడ్ ప్రత్యక్షం కావడం తో ఆర్ ఎస్ ఎస్ ఏమన్నా ఈ ప్రయత్నం లో భాగస్వామి అయిందా అన్న అనుమానాలు కూడా రావొచ్చు .గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు ఈ మొత్తం కుట్ర లో చంద్ర బాబు నాయుడు కు ఆయన కుమారుడు లోకేష్ కు ఎటువంటి సంబంధం లేదని చెప్పుకోవడం కోసం ఓ సంవత్సరం గడిచిపోయాక , భూమి ఉన్నంత కాలం బాబే ముఖ్య మంత్రి గా ఉండాలి , మిగతా రాజకీయ పార్టీలన్నీ నాశనం అయిపోవాలి అని శాపనార్థాలు పెట్టె ఒక పత్రికా పిల్లి ధన్ఖడ్ వెనుక అసలు కథ అని ఈ విదేశీ కుట్ర కథ ను మొదటి పేజి లోకి తెచ్చింది. చంద్ర బాబు నాయుడు కు కుట్రలు కుతంత్రాలు తెలియవు , పైగా ఆయనే మోడీ ని ఈ విషయం లో హెచ్చరించాడు అని కూడా ఆ పత్రిక రాసుకొచ్చింది . అయితే లోకేష్ ఎన్నడూ ధన్ఖడ్ ను కలవలేదని చెప్పేందుకు తెగ ప్రయత్నించి దొరికిపోయింది .

అదే పత్రిక గత ఏడాది జూన్ 18న, అంటే ధన్ఖడ్ రాజీనామా కు కొద్ది రోజుల ముందు లోకేష్ ఆయనను ఢిల్లీ లో కలిసిన ఫోటో తన పత్రిక లో కూడా ప్రచురించిన విషయం మరిచి పోయింది. ఇంతకు ఏది అనుమానాస్పదం? జగదీప్ ధన్ఖడ్ విదేశీ శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేయడానికి ప్రయత్నించడమా? ఎన్డీఏ భాగస్వామిగా ఉంటూనే చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు లోకేశ్ నాయుడు మోడీ ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాల్జేసేందుకు అనీల్ అంబానీ ద్వారా ధన్ఖడ్ ను చేరుకునేందుకు ప్రయత్నించడమా? చంద్ర బాబు నాయుడు ను ఆయన కుమారుడిని కాపాడుకునేందుకు పత్రికా పిల్లి వండి వార్చినది కట్టు కథా ? ఈ ప్రచారా లన్నిటినీ పటాపంచల్ చేస్తూ ధన్ఖడ్ మనవాడే అని ఆరెస్ఎస్, బీజేపీ సమూహాలకు సంకేతాలు పంపేందు కు ఆయనను నాగపూర్ దసరా ఉత్సవాలకు ఆహ్వానించడమా?.

# లోపాల ఆసరాతో 'సైబర్' దోపిడీ



హైదరాబాద్ లోని ఒక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) కంప్యూటర్ వ్యవస్థ లోని లోపాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు సుమారు రూ. 3.34 కోట్లను అక్రమంగా బదిలీ చేయడం సంచలనం కలిగించింది. ఈ అక్రమ వ్యవహారం సమాచారం సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు అందిన తర్వాత కేవలం రూ. 40 లక్షలను మాత్రమే నిలిపివేయగలిగారు. కంపెనీకి చెందిన కంప్యూటర్ వ్యవస్థలు లేదా ఎపిఐలు (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్) అనుమతి లేకుండా అనుసంధానం అయి ఉండవచ్చని, లేదా వాటి లోని లోపాలను దుర్వినియోగం చేసి ఉండవచ్చని, ఆ విధంగా అనధికారికంగా డబ్బు బదిలీలు జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఎపిఐ అనేది రెండు సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు పరస్పరం సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి, నిర్దిష్ట పనులను నిర్వహించడానికి ఉపయోగించే సాంకేతిక మార్గం.అలాంటి వ్యవస్థ లోకి అనధికారికంగా ప్రవేశిస్తే తగిన భద్రతా నియంత్రణలు ఉండవు సరికదా, చెల్లింపులు దుర్వినియోగమవుతాయి.ఈ ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ సిస్టమ్ లాగ్‌లు, ఎపిఐ లాగ్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, లావాదేవీల రికార్డులు, కంపెనీ అంతర్గత నివేదికలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన నుంచి ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపుల సంస్థలు ఎలాంటి భద్రత పాటించాలో తెలుసుకోవలసి ఉంది. ఎపిఐ భద్రత, బహుళ స్థాయి ధ్రువీకరణ, ఒక్కసారిగా జరిగే అసాధారణ లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ , నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడం ముఖ్యం. ఇలాంటి సైబర్ నేరాలు ఇటీవల పెరిగాయని గూగుల్ థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూపు నిపుణులు కొద్ది రోజుల క్రితం హెచ్చరించిన సంగతి ఇప్పుడు గుర్తు తెచ్చుకోవలసి ఉంటుంది. ప్రముఖ కంపెనీల ఎఐ సేవల లాగిన్ వివరాలను దొంగిలించి, కార్పొరేట్ సర్వర్ల లోకి చొరబడి, వాటి కంప్యూటింగ్ సామర్థ్యాలను వినియోగించుకుంటున్నారని గూగుల్ హెచ్చరించింది. ఇక్కడ హైదరాబాద్‌లో కూడా ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ వ్యవస్థ లోపాలే సైబర్ నేరగాళ్లకు ఆసరా అయ్యాయి.

# అంపైర్ నిర్ణయంపై వివాదం..

# ఒక్క పరుగు దూరంలో దేవదత్ ద్విశతకం!



### 199 పరుగుల వద్ద ఔట్.. భారత్ 'ఎ' జట్టును ఆదుకున్న పడిక్కల్ అద్భుత ఇన్నింగ్స్

**లింకన్, అక్టోబర్ 26:** న్యూజిలాండ్ 'ఎ' జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత 'ఎ' జట్టు బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ద్విశతకానికి కేవలం ఒక్క పరుగు దూరంలో ఉండగా అంపైర్ ఇచ్చిన వివాదాస్పద నిర్ణయంతో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. 199 పరుగుల వద్ద అతడు ఔట్‌గా ప్రకటించబడటంతో ద్విశతకం చేజారింది. ఈ నిర్ణయంపై పడిక్కల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 'ఎ' జట్టు కేవలం 113 పరుగులకే కుప్పకూలింది. అనంతరం న్యూజిలాండ్ 'ఎ' జట్టు 317 పరుగులు చేసి 204 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్ 10 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులో నిలదొక్కుకున్న పడిక్కల్, సాయి సుదర్శన్‌తో కలిసి మూడో వికెట్‌కు 215 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సుదర్శన్ 91 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఆ తర్వాత యశ్ రాథోడ్‌తో కలిసి పడిక్కల్ జట్టును పటిష్ట స్థితికి చేర్చాడు. 248 బంతుల్లో 24 ఫోర్లు, మూడు సిక్సర్లతో 199 పరుగులు సాధించాడు. న్యూజిలాండ్ బౌలర్ జాక్ గిబ్సన్ వేసిన బంతిని ఆడే ప్రయత్నంలో బంతి బ్యాట్‌కు తగిలిందని భావించిన అంపైర్ క్యాచ్ ఔట్‌గా ప్రకటించాడు. అయితే, బంతి బ్యాట్‌కు తగలలేదని పడిక్కల్ భావించడంతో మైదానంలో కొద్దిసేపు ఉత్కంఠ నెలకొంది. అనధికారిక టెస్టు మ్యాచ్‌లో నిర్ణయ సమీక్ష సదుపాయం లేకపోవడంతో అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేసే అవకాశం అతడికి లేకుండా పోయింది. పడిక్కల్ ఔటైనప్పటికీ భారత్ 'ఎ' జట్టు పోరాటాన్ని కొనసాగించింది. వాషింగ్టన్ సుందర్ అర్ధశతకంతో రాణించగా, మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 'ఎ' జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్ల నష్టానికి 488 పరుగులు చేసింది. దీంతో ప్రత్యర్థిపై 284 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఒక్క పరుగు తేడాతో ద్విశతకాన్ని కోల్పోయిన పడిక్కల్ ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది.

# న్యూజిలాండ్‌తో మూడో టీ20కి

# ఇషాన్ కిషన్ దూరం!

### - గాయం నుంచి కోలుకుంటున్న భారత వికెట్ కీపర్.. మరోసారి వైభవ్ సూర్యవంశీకి అవకాశం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20 మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ మూడో టీ20 మ్యాచ్‌కు కూడా దూరమయ్యాడు. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం వెల్లడించింది. తొలి టీ20 మ్యాచ్ సందర్భంగా ఇషాన్ కిషన్ కుడి తొడ కండరాలకు స్వల్ప గాయమైంది. దీంతో రెండో టీ20కి దూరమైన అతడు, ప్రస్తుతం కోలుకుంటున్నప్పటికీ మ్యాచ్‌లో ఆడేందుకు అవసరమైన పూర్తి శారీరక దృఢత్వాన్ని ఇంకా సాధించలేదు. వైద్య బృందం అతడి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఆటగాడి ఫిట్‌నెస్ విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదనే ఉద్దేశంతో మూడో మ్యాచ్‌కు కూడా అతడిని దూరంగా ఉంచారు. ఇషాన్ కిషన్ అందుబాటులో లేకపోవడంతో రెండో టీ20లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం లభించే సూచనలు కనిపిస్తున్నాయి. అలాగే, ప్రత్యామ్నాయ వికెట్ కీపర్ బ్యాటర్‌గా జట్టుతో చేరిన కుమార్ కుశాగ్ర మూడో టీ20కి కూడా జట్టుతోనే కొనసాగనున్నాడు. ఇప్పటికే వరుసగా రెండు టీ20 మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 20తో ఆధిక్యంలో ఉంది. మంగళవారం (అక్టోబర్ 27) వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20లోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది. మరోవైపు, సిరీస్‌పై ఆశలు నిలుపుకోవాలంటే ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తప్పనిసరిగా విజయం సాధించాల్సి ఉంటుంది.

# మిథాలీ రాజ్ రికార్డు బద్దలు..

# హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర!

### - జింబాబ్వేపై అద్భుత శతకం.. భారత మహిళా క్రికెట్‌లో రెండో స్థానానికి చేరిక

**వడోదర, అక్టోబర్ 26:** భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర సృష్టించింది. జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో అద్భుత శతకంతో చెలరేగిన ఆమె, భారత మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక శతకాలు సాధించిన క్రీడాకారిణుల జాబితాలో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను అధిగమించి రెండో స్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ 121 బంతుల్లో 126 పరుగులు సాధించింది. మ్యాచ్ ప్రారంభంలోనే భారత జట్టు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులో నిలదొక్కుకున్న హర్మన్‌ప్రీత్ బాధ్యతాయుతంగా ఆడుతూ జట్టును ఆదుకుంది.



ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగుల వరద పారించింది. ఆమె ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు ఉండటం విశేషం. ఈ శతకంతో ఆమె వన్డేల్లో తన ఎనిమిదో శతకాన్ని నమోదు చేసింది. ఇప్పటివరకు భారత మహిళల తరఫున వన్డేల్లో అత్యధిక శతకాలు సాధించిన జాబితాలో స్మృతి మంధాన 14 శతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఎనిమిది శతకాలతో రెండో స్థానానికి చేరుకోగా, మిథాలీ రాజ్ ఏడు శతకాలతో మూడో స్థానంలో నిలిచింది. ఇటీవల భారత జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటర్‌గా అద్భుత ప్రదర్శన చేస్తోంది. జింబాబ్వేతో జరిగిన టీ20 మ్యాచ్‌లోనూ 41 బంతుల్లో అజేయంగా 91 పరుగులు సాధించి సత్తా చాటింది. ఇప్పుడు వన్డేల్లోనూ శతకంతో మెరిసి తన ఫామ్‌ను నిరూపించుకుంది. హర్మన్‌ప్రీత్ ఇదే జోరును కొనసాగిస్తే భారత మహిళా క్రికెట్‌లో మరిన్ని రికార్డులు సాధించే అవకాశం ఉంది.

# ప్రమాదకర పిచ్‌పైనా వెనక్కి తగ్గని కోహ్లీ!

### ● ఆటగాళ్లలో పోరాట స్ఫూర్తి నింపాడు.. డుప్లెసిస్ ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ నాయకత్వ పటిమ, పోరాట స్ఫూర్తిపై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. వాండరర్స్ మైదానంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఓ టెస్టు మ్యాచ్‌లో పిచ్ అత్యంత ప్రమాదకరంగా మారినప్పటికీ కోహ్లీ తన జట్టు ఆటగాళ్లలో పోరాట స్ఫూర్తిని నింపాడని గుర్తుచేసుకున్నాడు. గెలుపు కోసం ఎంతటి పరిస్థితులనైనా ఎదుర్కొనే కోహ్లీ తత్వం తనను ఆకట్టుకుందని తెలిపాడు. **బంతి వేగానికి బ్యాటర్లు బెంబేలు** వాండరర్స్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో బంతి వేగంగా దూసుకొస్తూ అనూహ్యంగా పైకి లేవడంతో బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని డుప్లెసిస్ వివరించాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్ డీన్ ఎల్గర్ తలకు బంతి తగలడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని తెలిపాడు. ఆ పిచ్‌పై ఆడటం చాలా ప్రమాదకరంగా అనిపించిందని, ఎవరైనా ప్రాణాపాయానికి గురయ్యే పరిస్థితి ఉందని తాను భావించినట్లు వెల్లడించాడు. **గెలుపే లక్ష్యంగా కోహ్లీ వ్యూహం** ఆ సమయంలో భారత జట్టు మ్యాచ్‌లో కొంత ఆధిక్యంలో ఉందని డుప్లెసిస్ గుర్తుచేసుకున్నాడు. ఈ పరిస్థితుల్లో కోహ్లీ తన సహచర ఆటగాళ్లు ఒత్తిడికి తలొగ్గకుండా ఆడాలని కోరుకున్నాడని తెలిపాడు. బంతి చేతికి, గ్లౌజులకు లేదా శరీరానికి తగిలినప్పుడు బాధను బయటపెట్టకుండా, ఆటపై ఏకాగ్రత కొనసాగించాలని భారత బ్యాటర్లకు సూచించినట్లు వివరించాడు. ఆట నిలిచిపోయే పరిస్థితి రాకుండా మ్యాచ్‌ను కొనసాగించాలనే ఉద్దేశంతోనే ఈ సూచన చేసినట్లు డుప్లెసిస్ తన జ్ఞాపకాలను పంచుకున్నాడు. **మాటలతో కాదు.. చేతలతో నాయకత్వం** మైదానంలో కోహ్లీ చూపించే దూకుడు, పట్టుదల సహచర ఆటగాళ్లపైనా ప్రభావం చూపేవని డుప్లెసిస్ ప్రశంసించాడు. నాయకుడు తన మాటలతో మాత్రమే కాకుండా, తన ఆటతీరు, శిక్షణ, క్రమశిక్షణతో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నాడు. కోహ్లీ తీవ్రతను చూసి సహచర ఆటగాళ్లు కూడా అదే స్థాయిలో రాణించేందుకు ప్రయత్నించేవారని వివరించాడు. అతడి నాయకత్వం భారత జట్టులో పోరాట స్ఫూర్తిని పెంచిందని అభిప్రాయపడ్డాడు. **టెస్టు క్రికెట్‌లో కోహ్లీది ప్రత్యేక స్థానం** భారత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన సమయంలో కోహ్లీ 68 మ్యాచ్‌ల్లో 40 విజయాలు అందించాడు. ఈ ఘనతతో భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన కెప్టెన్‌గా నిలిచాడు. విదేశీ గడ్డపై కూడా భారత్ బలమైన జట్టుగా ఎదగడంలో అతడి నాయకత్వం కీలక పాత్ర పోషించింది. ఫిట్‌నెస్, వేగవంతమైన బౌలింగ్, దూకుడైన ఆటతీరుకు కోహ్లీ ప్రాధాన్యమిచ్చాడు. డుప్లెసిస్ తాజా వ్యాఖ్యలు కోహ్లీ నాయకత్వ శైలి, గెలుపు పట్ల అతడికున్న పట్టుదలకు మరో ఉదాహరణగా నిలిచాయి.

# రోజుకు గంట మీ కోసం కేటాయించుకోండి!

### - యువతకు ధోనీ కీలక సందేశం.. ఆరోగ్యమే నిజమైన సంపద

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** నేటి యువతరం తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సూచించారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గిపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా తరాల వారు చిన్నప్పటి నుంచే వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. రోజులో కనీసం ఒక గంట సమయాన్ని శారీరక దృఢత్వం కోసం కేటాయించాలని సూచించారు. **తగ్గిన శారీరక శ్రమ.. పెరిగిన అనారోగ్యకర అలవాట్లు** ప్రముఖ రచయిత, గేయరచయిత జావేద్ అక్తర్‌తో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ యువత ఆరోగ్యంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. గతంలో ప్రజల దైనందిన జీవితంలో నడక, శారీరక శ్రమ సహజంగా భాగంగా ఉండేవని గుర్తుచేశారు. ప్రస్తుతం చిన్న దూరాలకు వెళ్లేందుకు కూడా వాహనాలపై ఆధారపడటం, కార్యాలయాల్లో గంటల తరబడి కూర్చొని పనిచేయడం సాధారణమైందన్నారు. గతంలో ఉన్న ఆహారపు అలవాట్లు కొనసాగుతున్నప్పటికీ, శరీరానికి అవసరమైన శారీరక శ్రమ గణనీయంగా తగ్గిపోయిందని వివరించారు. దీనికి తోడు చక్కెర అధికంగా ఉండే పదార్థాలు, నూనెలో వేయించిన ఆహారం, త్వరగా తయారయ్యే ఆహార పదార్థాల వినియోగం పెరగడం ఆందోళనకరమన్నారు. **చిన్నప్పటి నుంచే ఆటలను ప్రోత్సహించాలి** పిల్లలు పాఠశాల స్థాయి నుంచే వివిధ క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ధోనీ సూచించారు. ఒకే ఆటకు పరిమితం చేయకుండా, వారికి ఆసక్తి ఉన్న వివిధ క్రీడలను ప్రయత్నించే అవకాశం కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులు కావాల్సిన అవసరం లేదని, అయితే చిన్నప్పటి నుంచి ఆటలకు అలవాటు పడటం జీవితాంతం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. 30 నుంచి 35 ఏళ్ల వయసు దాటిన తర్వాత కూడా శారీరక దృఢత్వానికి ప్రాధాన్యమిచ్చినవారు మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉండే అవకాశముందని వివరించారు. **విజయమైనా.. అపజయమైనా ఆటలు నేర్పే పాఠాలెన్నో!** క్రీడలు శారీరక దృఢత్వానికే పరిమితం కావని, జీవితానికి అవసరమైన ఎన్నో విలువలను నేర్పిస్తాయని ధోనీ పేర్కొన్నారు. ఓటమిని స్వీకరించడం, విజయం సాధించినప్పుడు సంయమనం పాటించడం, మనలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం వంటి లక్షణాలను ఆటలు పెంపొందిస్తాయన్నారు. కుటుంబ బాధ్యతలు పెరిగే కొద్దీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరింత ముఖ్యమవుతుందని చెప్పారు. పిల్లలతో కలిసి ఆడుకోవడం, కుటుంబ సభ్యులతో చురుకుగా గడపడం వంటి ఆనందాలను ఆస్వాదించాలన్నా శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. **ఆరోగ్యంపై పెట్టుబడే జీవితానికి భరోసా** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజులో ఒక గంట కేటాయించాలని ధోనీ పిలుపునిచ్చారు. నడక, సైకిల్ తొక్కడం, ఈత లేదా తమకు నచ్చిన ఏదైనా క్రీడను ఎంచుకుని క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయవచ్చన్నారు. వ్యాయామంతో పాటు ఆహారపు అలవాట్లను కూడా మెరుగుపరచుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదని, మనపై ఆధారపడినవారు, మనల్ని ప్రేమించే కుటుంబ సభ్యుల కోసం కూడా ఆరోగ్యంగా ఉండాలని ధోనీ స్పష్టం చేశారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



## బాక్సాఫీస్ చరిత్రను తిరగరాసిన రజనీ..

## తమిళ సినీ చరిత్రలో నెం.1 చిత్రంగా 'జైలర్ 2'!



సూపర్‌స్టార్ రజనీకాంత్ బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా ఏంటో నిరూపించారు. ఆయన నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు రజనీ, అక్షయ్ కుమార్ నటించిన '2.0' పేరిట ఉన్న రికార్డును ఈ సినిమా బద్దలు కొట్టింది. '2.0' తన లైఫ్‌టైమ్ థియేట్రికల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 691 కోట్లు వసూలు చేయగా, ఆ రికార్డును 'జైలర్ 2' అధిగమించింది.అక్టోబర్ 15న విడుదలైన ఈ చిత్రం, కేవలం 11 రోజుల్లోనే ఈ అరుదైన మైలురాయిని చేరుకుంది. ట్రేడ్ ట్రాకర్ 'శాక్నిల్క్' ప్రకారం.. ఆదివారం నాటికి 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా రూ. 710.35 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసింది. దీంతో 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా కూడా నిలిచింది.

దేశీయంగా కూడా ఈ సినిమా అద్భుతమైన వసూళ్లను రాబడుతోంది. ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా రూ. 25.70 కోట్ల గ్రాస్ వసూలు చేయగా, మొత్తం ఇండియా గ్రాస్ కలెక్షన్ రూ. 466.85 కోట్లకు చేరింది. ఇండియా నెట్ కలెక్షన్ రూ. 398.70 కోట్లుగా ఉంది.విడుదలైన అన్ని భాషల్లోనూ 'జైలర్ 2' అద్భుతమైన ఆదరణ పొందుతోంది. ఆదివారం రోజున తమిళ వెర్షన్ 5,683 షోల ద్వారా రూ. 17.35 కోట్లు వసూలు చేయగా, తెలుగు వెర్షన్ 1,860 షోల ద్వారా రూ. 4.50 కోట్లు రాబట్టింది. హిందీ వెర్షన్ రూ. 3.15 కోట్లు, కన్నడ వెర్షన్ రూ. 0.70 కోట్లు కలెక్ట్ చేశాయి. అన్ని భాషల్లోనూ వస్తున్న ఈ స్పందనే సినిమా రికార్డులకు కారణమైంది.'జైలర్ 2' తన ప్రయాణంలో అనేక రికార్డులను నెలకొల్పింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా రూ. 300 కోట్ల మార్కును (3 రోజుల్లో), రూ. 400 కోట్ల మార్కును (4 రోజుల్లో) దాటిన తమిళ చిత్రంగా ఇది ఇప్పటికే రికార్డు సృష్టించింది. ఈ చారిత్రాత్మక విజయంపై దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "థియేటర్లలో పండగ వాతావరణం నెలకొంది! తలైవా మ్యాజిక్ వేరే లెవెల్. 'జైలర్ 2'కు అద్భుతమైన ప్రేమ, ఆదరణ అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ప్రేక్షకులు ఇలా సంబరాలు చేసుకోవడాన్ని మించిన ఆనందం లేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో తమిళ సినీ పరిశ్రమలో తిరుగులేని బాక్సాఫీస్ కింగ్‌గా రజినీకాంత్ మరోసారి తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు.

## అభిమానులకు సారీ చెప్పిన హీరో విష్వక్ సేన్



యంగ్ హీరో, దర్శకుడు విష్వక్ సేన్ ఏర్పాటు చేసిన ఫ్యాన్ ఫొటో సెషన్‌లో గందరగోళం తలెత్తింది. హైదరాబాద్‌లోని సారథి స్టూడియోస్‌లో ఆయన దర్శకత్వం వహించి, నటించిన 'కల్ట్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, అంచనాలకు మించి అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో కార్యక్రమాన్ని మధ్యలోనే రద్దు చేయాల్సి రాగా, ఈ ఘటనపై విష్వక్ సేన్ అభిమానులకు హృదయపూర్వకంగా క్షమాపణలు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే, అక్టోబర్ 30న విడుదల కానున్న 'కల్ట్' సినిమా ప్రచారంలో భాగంగా విష్వక్ సేన్ అభిమానులతో ఫొటో సెషన్ ఏర్పాటు చేశారు. అయితే, నిర్వాహకుల అంచనాలు తలకిందులు చేస్తూ వేలాది మంది అభిమానులు రావడంతో భద్రతా ఏర్పాట్లు సరిపోలేదు. దీంతో తోపులాట జరిగి, పరిస్థితి చేయిదాటిపోయింది. భద్రతా కారణాల దృష్ట్యా విష్వక్ సేన్ అక్కడి నుంచి వెళ్లిపోవడంతో, దూరప్రాంతాల నుంచి వచ్చిన ఎందరో అభిమానులు నిరాశతో వెనుదిరిగారు.ఈ ఘటనపై విష్వక్ సేన్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ భావోద్వేగ ప్రకటన విడుదల చేశారు. "ఫొటో సెషన్ సమయంలో మీకు కలిగిన అసౌకర్యానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను. నాతో ఫోటో దిగాలని వచ్చి, అవకాశం దక్కక నిరాశతో వెనుదిరిగిన ప్రతి అభిమానికి సారీ. మీ అందరినీ పలకరించలేకపోయినందుకు ఎంతో బాధగా ఉంది" అని పేర్కొన్నారు. అభిమానుల ప్రేమ ఊహించని స్థాయిలో ఉందని, త్వరలోనే పటిష్ఠమైన భద్రత, మెరుగైన ఏర్పాట్లతో మరోసారి ఫ్యాన్ మీట్ నిర్వహిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## దర్శ్య గురించి చెబుతూ కన్నీటిపర్యంతమైన నటి ఆమని



దివంగత నటి సౌందర్యను తలుచుకుని సీనియర్ నటి ఆమని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో, సౌందర్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. సౌందర్య అందం, వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, ఆమె జీవితంలో ఎదుర్కొన్న ఒంటరి పోరాటాన్ని వివరించారు.

"చాలామంది ముఖానికి మేకప్ వేస్తేనే తెరపై అందంగా కనిపిస్తారు. కానీ సౌందర్య మాత్రం ఎలాంటి మేకప్ లేకపోయినా అచ్చం దేవతలా ఉండేది. ఆమె నిజంగానే ఓ దేవత. అంత అందంగా ఉండేది కాబట్టేనేమో, ఆ దేవుడు కూడా అంత తొందరగా ఆ దేవతల్లోనే కలిపేసుకున్నాడు" అంటూ ఆమని కన్నీటిపర్యంతమయ్యారు. సినీ రంగంలో ఉన్నప్పటికీ, ""నేను ఇలాగే ఉంటాను.. నాకంటూ ఒక పద్ధతి ఉంది' అని ఒక గిరి గీసుకుని ఉండేది" అని ఆమని తెలిపారు.సౌందర్య ఎంతో అమాయకురాలని, ఆమె వ్యవహారాలన్నీ తొలుత ఆమె తండ్రి, ఆయన మరణం తర్వాత అన్నయ్య చూసుకునేవారని ఆమని గుర్తుచేసుకున్నారు. కష్టపడి కోట్లు సంపాదించినా, భర్త, పిల్లలతో సంతోషంగా జీవించాలనే తన కలలు నెరవేరకుండానే వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బెంగళూరులోని సౌందర్య ఇంటికి వెళ్లానని, ఒకప్పుడు కళకళలాడిన ఆ ఇల్లు పాడుబడినట్టు కనిపించడంతో తన గుండె తరుక్కుపోయిందని ఆమని చెప్పారు. దక్షిణాది ప్రేక్షకులచే మహానటిగా కీర్తించబడిన సౌందర్య, చిన్న వయసులోనే హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా

## 'ఆదర్శ కుటుంబం' త్రివిక్రమ్ సినిమాలకు భిన్నంగా ఉంటుంది

హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మీడియాతో మాట్లాడిన శ్రీనిధి, ఈ సినిమా తనకు ప్రత్యేకమని చెప్పారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించాలన్నది తన కోరికని, ఆయన నుంచి అవకాశం రావడం సంతోషంగా అనిపించిందని తెలిపారు. ఈ కథ త్రివిక్రమ్ గత సినిమాల కంటే భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ సినిమాలో శ్రీనిధి తల్లి పాత్రలో కనిపించనున్నారు. చిట్‌ఫండ్‌లో డబ్బులు పోగొట్టుకుని అప్పుల్లో కూరుకుపోయే మహిళగా నటించారు. తొలిసారి పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడంతో మొదట కొంత సందేహం కలిగినా, సినిమా చూసిన తర్వాత తన నటనపై సంతృప్తి కలిగిందని చెప్పారు. త్రివిక్రమ్ రాసిన సంభాషణల్లో మంచి అర్థం ఉంటుందని, ప్రతి డైలాగ్‌ను అర్థం చేసుకుని చెప్పేందుకు ప్రయత్నించానని శ్రీనిధి తెలిపారు. వెంకటేష్ కామెడీ టైమింగ్ అద్భుతమని, ఆయనతో కలిసి నటించడం మంచి అనుభవమని అన్నారు. సినిమా విడుదల తేదీని అక్టోబర్ 9 నుంచి 30కి మార్చడంపై స్పందిస్తూ, మంచి అవుట్‌పుట్ కోసం అదనపు సమయం తీసుకోవడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. కథ నచ్చితేనే సినిమాలు ఎంచుకుంటానని చెప్పిన శ్రీనిధి, ప్రస్తుతం ఓ కన్నడ చిత్రంలో నటిస్తున్నట్లు వెల్లడించారు. మరికొన్ని తెలుగు సినిమాలపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.



## పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో సాయి పల్లవి..

ఈ దీపావళికి 'రామాయణ'తో సీతగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు నటి సాయి పల్లవి. ఈ సినిమాతో పాటు ఆమె త్వరలో ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫసర్‌గా యాక్షన్ పంచడానికి సిద్ధమయ్యారు. ధనుష్, మమ్ముట్టి, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ఓం'. 'అమరన్' సినిమాతో ప్రేక్షకులను కట్టిపడేసిన రాజ్‌కుమార్ పెరియసామి ఈ సినిమాకి దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో సాయి పల్లవి నిత్యా రెడ్డి అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సోమవారం ఆమె పాత్రను పరిచయం చేస్తూ చిత్ర బృందం వీడియోను విడుదల చేసింది. ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీస్ నిత్యా రెడ్డి ఏం చేశారు. 'ఆపరేషన్ ఓం' ఏంటి? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613